18 విచిత్ర నవలా గ్రంథమాల,

1 వ అనుబంధము.

మానసంరక్షణము.





కోసూరి రంగయ్య,

నర్సాపురం.


కోసూరి రంగయ్య

సంపాదకుఁడు

శ్రీ సీతారామా ముద్రాక్షరశాల,

నర్సాపురం.

మానసంరక్షణము.



మొదటి ప్రకరణము.



భయంకర ప్రతిజ్ఞ.

నేఁ [illegible] గ భగవానుని మందిరమున విరాణ్మహాత్మ్యము. కుమారీవ్రతోద్యాపనాభిలాషిణులగు [illegible] రు బాలికామణులు ప్రాతఃకాలమున [illegible] ముఁ [illegible] మందిరమునఁ [illegible] గూర్చుండియుండిరి.

[illegible] లు, [illegible] మ్రోగు [illegible], [illegible] మానస్య ప్రజలు [illegible] కన్యకల సమూహమునఁ దద్వ్రతోద్యాపనార్థ [illegible] కూర్చుండియుండిరి. [illegible] యానుష్ఠానల ననుసరించి [illegible] ధకోహించి [illegible] సాహసము [illegible] బహిఃప్రదేశమం [illegible] వచ్చెను.

[illegible] లింగధ [illegible] వాసని [illegible] పుష్పంబులతోడను, [illegible] పత్రంబులతోడను, అగరు చందనాది సుగంధద్రవ్యంబులతో [illegible] స్థలం [illegible] యుండెను. [illegible] గమ [illegible]

బట్టి కూర్చుండి యుండిన, యనాఘ్రాతావాస మల్లికాకుసుమ సదృశులగు బాలికామణుల ముఖకమలంబుల సరళతయుఁ దేజస్సును బ్రకాశించుచుండెను. తన్మనోదర్పణ ప్రతిబింబ భక్తిప్రాప్తులై, తదేక చిత్తంబుల నేకలింగ భగవాను నారాధించుచుండిరి. వ్రతములు పరిసమాప్తి నొందిన బాలికలందరును దక్షిణ యొసంగి మందిరము నుండి వెడలుచుండిరి. కొందఱు పల్లకిలపయినను, గొందఱు బండ్లపయినను, మఱికొందఱు పాదచారులయి తమ తమ నివాసముల కేగుచుండిరి. దూరప్రదేశములనుండి యరుదెంచిన యాత్రికులు మందిరమునకుఁ జేరియుండిన సత్రములయందును జలువ పందిళ్లయందును గూరుకొనుచుండిరి.

సకలప్రాణి సంరక్షణకార్యఘటనాసమర్థుండగు సూర్యా దిసభానుని కిరణజాలంబులు పూజానిమగ్న చిత్తయగు రసపుత్ర బాలిక నేమియుం జేయలేక క్రమక్రమంబునఁ దీక్ష విహీనగాఁ బొందుచుండె.

ఆ బాలిక సిసోదియావంశమున జన్మించినది. ఆమె ప్రఫుల్ల పంకేరుహాననంబునఁ బ్రతిభాసరళతలు నిత్యము వాసము సేయుచుండెను. ఆమె సమ్ముఖమునఁగల పుష్పపాత్రయందుఁ బలువిధంబులగుఁ బుష్పములు నిండియుండెను

వాని సౌరభము స్వర్గలోకమువఱకు వ్యాపించుచుండెను. ఆ బాలిక నిద్రాస్థానంబున గంధర్వ నిర్మితాయుత దేవమందిరమును నొంటరిగ నొక కుశాసనమునందు కూర్చుండి, తన ముఖ ఫలకమున సమున్నతశోభనాతిశయ సమయమున ప్రతిబింబించుకొని యానాటకయందు నిమగ్నయై యుండెను. సుగంధితవాసితకేసర పుష్పమాల యొకటి యామె యంగాంగ యొయ్యారిభంగిమల సద్యశ్శ కేశకలాపంబునందు విరాజిల్లుచుండెను. పూజాసమయంబున నాబాలిక తనకు నిత్యార్చ్యంబుచ్చి శివునియందు భక్తిప్రవశియై పుష్ప రాజి నాదేవదేవునికి గుప్పించి యామందిరమునుండి వెలుపలకు వచ్చెను. ఆమె యుద్యానమునందు చేరుకొనిన శివికయు వాహకులు. కాని వాహకులు మార్గము చూపట లేరు. వాహకుల విలంబనమును గాంచి యాబాలిక మెల్ల మెల్లగా నా దేవమందిరమునకుఁ జేరియుండిన పలాశకాననం బున బ్రవేశించెను. అందు ఫలవృక్షములు విస్తారముగ నుండు దానికి కాదు. కాని యది యొక ధ్యానవనము. ఆ యుపవనమునకు ముఖ్య విశిష్టత వాటిపూ లతో నిండియుండుటయే. ఆ దేవాలయమునకు నలుదెసలం గల దేవమందిరములు విచిత్రశిల్పకళానైపుణ్యమునుఁ జేరు చుండు నయనానందముగ నుండెను. ఆ మందిరములకుఁ జుట్టు

ఫలపుష్పసమృద్ధములగు వృక్షశ్రేణులును వనలతలును నేత్రయో మ నోజ్ఞములయి తనరారుచుండెను. మన సింహోదితయా బాలిక యా దేవమందిరముల నొకటొకటిగఁ జూడఁ దలంచి యా వై పున కేగెను. ప్రథమ మందిరమున గణపతి విగ్రహము క లదు. ద్వితీయ మందిరమునఁ జగద్రక్షాపరాయణుండైన మ కరవాహినీ గంగాదేవి విగ్రహమును, తృతీయ మందిరమున మహేశ్వరుని రుద్రమూర్తియుఁ గలవు. ఆ బాలిక యామం దిరములఁ గలక్రమముగఁ జూచి మందిరముల దిరిగివచ్చి వ సంతారామమునందలి యొక యరుగుపైఁ గూర్చుండి యా సౌ ధ ముఖమునఁ జూచెను. నారాయణభవనంబున మహాశాస్త్ర గానఁ గావ్యమును గావించి పక్షులఁ జెవ్వారంబునఁ జకితులఁ డగునో యాటులనే యా బాలికయు సంభ్రమచిత్తయయి నిల చెను. పిదప నాపె పృష్ఠస్వరంబున వానిని సంకేతించి. "ము క్తయసింహా! నీ విటులేల వచ్చితివి? యని ప్రశ్నించెను.

"అనసూయా! నేను వచ్చితినని నన్ను ప్రశ్నించుచుం టివా? నీ కొఱకు వ్యాకులమును కలిగి నాకు మోచరింపం డి వచ్చినో తెలియఁ జాలకుంటిని."

"ముక్తయసింహా! కులాంగనలు నిట్టి నిర్జనప్రదేశమునఁ గ లసికొనుట నిరోషవ్యాపారము కాఁజాలదని నీ వెఱుంగవా?

నీవిచటినుండి వేగమే వెడలిపొమ్ము.”

అనసూయా! నీయందు నాకు హత్తియుండిన ప్రణయ మతి గంభీరము—అతిప్రగాఢము—అతివేగవంతము. నీవ యన కనుంగొనవచ్చిన చంచల తీక్ష్ణ వీక్షణ [illegible] నాటు డన్నై నీ రూప లావణ్య [illegible] చను [illegible] నైయుండెను. అది నీ మేలుగాదు. అక్కా! నీవు మిగులఁ గఠిన చిత్తవు. [illegible], నన్ను [illegible] పొమ్మనుటకు నీ నోరెటులాడును? ఎన్ని నాళ్ళనుండియో యీ కాంక్షము నిన్ను గలిసికొని నా [illegible] దలంతు. కాని, నేటి దనుక [illegible] పదమ్ములను. “నీ సుందరముఖా రవిందము నొకమారు కాంచిన మాత్రముననే నా హృదయ మానంద [illegible] మగు. నేనీ పృథ్విని విడిచి స్వర్గలోకమున విహరణ మొనరించుచుండినటులఁ దలంతును. నీ మృదు మధురాలాపంబుల నాలించి దుర్భర కామవేదనా భరము నుండి విముక్తుండ నగుదు. [illegible] భగవానుఁడు తన దయారసము [illegible] నీ సాక్షాత్కార [illegible] ముగ [illegible]. [illegible] నా [illegible] ముగ [illegible] వరించు పనియు [illegible]” ననెను.

అనసూయ యీమహా [illegible] త్తేజితస్వరంబున, “దుర్మయ

సింహా! నేను కులకన్యకను. నాతో నిట్టి నిర్జన ప్రదేశంబున నిష్ప్రభావంబుతోఁ బ్రసంగించుట కేవల మధర్మము. నీవు నామార్గమునుండి తొలఁగి పొమ్ము. నే వెడలి పోయెద" వనెను.

"ఓహో! తొలఁగిపోదువా? పొమ్ము. అనసూయా! వెడలి పొమ్ము. నా సహృదయమును హరించి శూన్యమొనరించి పొమ్ము. నీ సుగుణ సంపత్తి వెలలఁ బాతివ్రత్యతో కొంచెము విచారించి చూడుము! కులీనుడ్రిలనా పిడిగి — స్వదేశ బాంధవ్యంబంచితి — సత్పురుషులకు స్వభావసిద్ధంబగు స్వాతంత్ర్యము సౌలభ్యము పాముపా నీవను స్వీకరించితిని. మానవులు నారాల వైభవములకు దవ్వై సామాన్యవిభాగికి కల వారిఁ జేరఁ గని శ్రీనాథమచుంటిని. అనసూయా! ఇప్పటికైనను నాపయి కనికరముంచగలుగుట లేదుకదా? ఏమి! నేను నిరాశాహతుండనయి నా జీవితావధియంతయు నీ విరహాగ్నిలముఁ బరితాపించుచు గావలసిన వాఁడనే యగుదునా?" యని సింహయ్య పలికెను.

అనసూయ సింహయ్యతోఁ గఠినపలుకులన్నింటిని తాలిం చెను. మఱియుఁ గొంత సమయంబున, "దుష్టయసింహా! నీ వచనంబులను వినుచుండుట కియ్యది, యుప

యుక్త స్థానముకాదు. ప్రజలు మనల న్విశ్చితియుండు గాం
చిన వారు తమ మనంబుల నేమి తలంతురో కొంచెము యో
జించి చూడు" మనెను.

మఱియు ప్రియంవదయుఁ మందస్మితవదనయై, "వార లేమి
తలంతురు? [illegible] నిన్ను
నఁ [illegible]" [illegible].

అట్టి ప్రియంవద [illegible] అన
సూయ [illegible] లేకపోయెను. [illegible]
ముఖసరోజ [illegible] చెను. ఆమె
విషాదితయుఁ గుపితయు నయ్యెను. [illegible] ని
క్కించి [illegible]
చుచు, [illegible], "[illegible]! [illegible]
[illegible]
రిని మొగిలొ [illegible]
నీచునకు—[illegible]—[illegible] మాట వి
నోడకరంగదు. నీవు డా! [illegible] లంకి హా
మ్ము. కాదేని [illegible] రాపింతు"
ననెను.

అనసూయ పచియుంచిన యీ పలుకులచే [illegible]

హాని ముఖమండలము మేఘాచ్ఛన్న సూర్యమండలము పగిది దోఁచెను. వదనంబున భీషణభ్రూకుటి చూపట్టెను. కఠోర హస్తము దృఢముష్టిబద్ధమయ్యెను. అంత నలిఁ పనసూయ దెసఁ గోపస్ఫూర్తనేత్రంబులఁ బరికించుచు, "ఓగర్వగర్వితా! రాఁబోఁడు తెన్నఁడైన దేవాపమానమును సహింపఁజాలరు. నీవిబలవు కావుండిన దానికిఁ దగుఁ బ్రాయశ్చిత్తము నేఁడే యనుభవించియుండువు. ఓ పరస్త్రీ! నేనసలి కాలంబునసే నిన్ను ముసలమ్మనుల హస్తగి నుండి కు దీన — నీదురంతాహంకారము భస్మపటలము గ వించున్న — నీ పిం హాని నామ విశ్వప్రపంచమున ఁడీ లుప్తమయిపోవు" నని పలికి యాతఁడు చోప్పున దాసి జననెను.

అనసూయ దుస్తరయాసి. హాని స్వాభావికమును నాగుగ నాతెంగియుండిన దగుట వాని యాగ్రయంకర ప్రతిజ్ఞావచనము లామె విచారవిహీనమానసఁ జిన గశివ్యమున యొక యశుభచ్ఛాయను వ్యాపింపఁజేసెను. ఆదప నా బాలిక తన మానసంబున నెన్నియో తలపోయుచు నా యుద్యానవనము నుండి వెడలి శిబికపయి నధిరోహించి తన మందిరమునకుఁ బోయి చేరెను.

రెండవ ప్రకరణము.



— ♦ ప్రథమ సందర్శనము. ♦ —

ఉమాశ్రీవరసింహునకు మన యనసూయ ఏకమాత్రపు సంతానము. సిసోదియా వంశమునకు లలామభూతుండును మేవాడ్ రాజ్య ప్రచార భాస్కరుండునగు మహారాణాప్రతాపసింహుఁడు స్వర్గమేగిన పిదప నావంశమునకుఁజెందిన యొకశాఖ మేవాడు పర్వతప్రదేశంబుల నేకారణంబుననో వదలివైచి యాగ్రానగరమునకు నతిదూరంబున నొక చిన్న దుర్గమును నిర్మించుకొని యందు నివసింపఁ బోయెను. ఆ దుర్గాధిపతిగాను యశోవంతసింహుఁడు ప్రతాపసింహుని దక్షిణ పార్శ్వంబున నిలచి చిత్తూరుఁ యందును హల్దిఘాటు యుద్ధమందు ఖడ్గ సంచాలన మొనరించియుండెను. ఆనగరదుర్గమున ఉమాశ్రీవరసింగ యనంగు పుత్రుండు యువరాజపదము స్వీయముగ యశోవంతుని రక్తహస్తఖడ్గధారాప్రభావంబు ననుభవము చేసియుండెను. బాల్యమునందె జనకుని సమక్షమున హల్దిఘాటు యుద్ధసమాచారముల నభివర్ణించుచుండఁ బ్రతా

పుని సహచరుఁడు యశోసింహుని ధైర్యసాహస పరాక్రమం బులు, యుద్ధకుశలత మున్నగు యనుపమ గుణంబుల మిక్కిలి యభిరుచితో నభినందించుచుండును. ఉదారమానసుఁడగు అక్బరుచక్రవర్తి వీరపురుషుల సమ్మానించుటలో నందెవేసిన చేయిదై యుండెను. ప్రతాపసింహునిపయి నితఁడు ఘోర త్యాచారముల నొనరించినట్టుల యితిహాసకారులు వీనిని కళం కమండితునిగ నొనర్చి యుండిరి. కాని, యశోసింహుని యె డ నుదారతఁ జూపుటయం దితఁడు కుంఠితుఁడు కాలేదు.

అక్బరు యశోసింహుని బలవీర్య పరాక్రమంబుల నా లించి ముగ్ధుఁడయి మానసింహుని యాధీనమున వానికొక సైన్యవిభాగమునకుఁ బరిపాలనాధికార మొసంగఁ గోరియుం డెను. కాని గర్వపూరితుఁడగు యశోసింహుఁడు సహాయము గ బాదుషా యనుగ్రహమును బ్రత్యుత్థాన మొనరించియుం డెను. పిదప వాని పుత్రుఁడగు అరిసింహుఁ డసన్యోపాయుఁ డై జహంగీరు బాదుషా యాధీనమున సేనాపతి పదవిని బ రిగ్రహించెను.

జహంగీరుని రాజత్వపరిశేష భాగంబున "మన్సబు దారీ" బిరుదములనుబడసిన రసపుత్రులలో నరిసింహుఁ డొకఁ డు జహంగీరుని మరణాంతమున షాజహాన్ సామ్రాట్టయ్యెను.

అతఁడు హిందూయుమాత్రిపులయందంత శ్రద్ధావంతుఁడు గాకుం
డుటవలనఁ బ్రథమమున నరిసింహున కంతమాన్యతగలిగి
యుండలేదు. కాని షాజహానుని ప్రియమగు యుమాత్రివు ము
క్తియార్ ఖానుని సాహాయ్యమున నరిసింహుని యశము బ్ర
తిపత్తియు నితర హిందూ యుమాత్రిపులకంటె నాధిక్యతను
వహించెను.

ఇట్టివిధంబగుసహాయమున సిక్కోటీయునిపట్టమున ని
శాంతము ప్రాప్నీయముగానుండినను బెక్కుకారణంబుల
దాని నతఁడు వాంఛింపవలసిన వాఁడయ్యెను. అరిసింహుఁడు
ముక్తియార్ఖానని స్నేహసూత్రమున నాబద్ధుఁ డయ్యెను
గాటియు వారి మిత్రత్వ మతిశయ దృఢభావముం జెందుచు
వచ్చెను.

ఒకనాఁడు ముక్తియార్ఖాను సంధ్యాసమయమున వాహ్యా
ళికై బయలువెడలి దాదా నరిసింహుని దుర్గసమీపమునకుఁ
జేరెను. ఇంత సామీప్యమున కరుదెంచియుఁ దన ప్రియ
మిత్రుని సందర్శింపక మగిడిపోవుట భావ్యముగాదని తన మ
నంబునఁ దలంచి ముక్తియార్ఖానుఁడా పురమునఁ బ్రవేశిం
చెను.

అరిసింహుఁడు సౌధోపరిభాగమునఁ గూర్చుండి నిమగ్న

చిత్తముననొక గ్రంథమును బఠించుచుండెను. వాని సమీపమున స్థిరవిద్యుల్లతాతుల్యయు—హేమమృణాళినీసదృశయు—జ్యోతిర్మయియు—యౌవనోన్మత్తయునగు అనసూయ కూర్చుండియుండి మిక్కిలి శ్రద్ధతో నాగ్రంథము నాలించుచుంట ముక్తియారుఖానుఁ డవలోకించెను.

గ్రంథము—చాంద్‌కవి విరచితంబగు తేజతరంగితోద్భాసమయంబగు సమరగీతము. అరిసింహుఁడు నిరంతరము దైవగ్రంథమువలె తద్గ్రంథపారాయణ సేయుచుండును. చదువఁ జదువ వాని వీరహృదయము స్వచ్ఛమయి యానందముతో నృత్యము జేయుచుండెను. చౌహాన వీరపురుషుల కీర్తి ప్రశస్తి చదువునపుడు వాని మనస్తృప్తిని బలెఁ జేయుచుండెను.

ముక్తియారుఖానుఁ డరిసింహుని పుత్రిక యందొప్పుచుండిన రూపలావణ్యాతిశయంబుల కథను వినియుండెను గాని వాని కర్ణచక్షువుల కిపుడు ద్వంద్వయుద్ధముగాఁ దొడంగెను. అతఁడు ముగ్ధచిత్తముతో నా యతులనీయ సౌందర్య గరిమయు—భువనమోహినీ యౌవనోన్మత్త మూర్తిని గాంచి తన హృదయమును గోల్పోయెను. చంద్రికిరణోజ్జ్వలతను, పుష్పకోమలతను, నవనీత స్నిగ్ధతను మథనమొనరించి విధాత నిర్మ

వంబున నీయప్సరసను నిరీక్షించియుండునా యని, యతఁడు తన మనంబునఁ దలపోయసాగెను.

ముక్తియా రామోహనకాంతి నున్మత్తగవాక్షమార్గంబునఁ గొన్నిమారులు అవలోకించెను. కాని యామె దర్శన తృష్ణ యెంతకుఁ దీరకుండెను. చూచిన కొలఁదియు నామెను మఱల మఱలఁ గాంచుటకై వాని నెమ్మనమునఁ బోడము చూపెను. దర్శనముచే నా కాంత —యభిప్రాయమువలని ప్రేమబీజము లా ముక్తియారుని పాషాణవిదారహృదయక్షేత్రమున మొలకలెత్తసాగెను. ఆయని విధంబున నిస్త్రీ భావంబుతో —భీతితో— పవిత్రతతోఁ గాంచుట లాభదాయకము గాదని తలఁచి యతఁడు కొంతసేపునకు కేక "అరిసింహా! అరిసింహా!!" యని కేకలిడెను.

ముక్తియారుఖానుఁడు తన మందిరమునకు విచ్చేయుటఁ గాంచి, అరిసింహుఁడు తాను చదువుచుండిన గ్రంథమును మూసివేసెను. సౌధోపరిభాగమునుండి క్రిందికి దిగివచ్చి తన మిత్రునకు స్వాగతమొసంగెను. ఆసమ్యుల్లతావద్మకోంగి యగు అనసూయ —అలక్ష్యభావముతో నావిరహృదయము దహించిఁ జేయుచు మరాళగమనమునఁ తన సౌందర్యకాంతిని వెదఁజల్లుచు వచ్చుచునుండె మేడపై నచట.

ముక్తియారు చకితుఁ డయ్యెను. అతఁడు కంపితస్వరం బుతో "అరిసింహా! యీమెయేకదా మీకన్యక" యనెను.

"ఔను. నేటిదనుక నీవు కనియుండలేదా?"

"లేదు. నేఁడే ప్రథమ సందర్శనము. బాలిక కింత వయస్సు మీఱినను బరిణయము గావింపవైతివి! వివాహ ప్రయత్నము లేమైన గావించుచుంటివా?"

"మిత్రమా! జన్మమృత్యు వైవాహికములు దైవాధీనములని తలంతును. చౌహాన రాజకుమారున కీమె నిచ్చి వివాహము సేయుటకుఁ బ్రయత్నములు జరుగుచున్నవి."

ముక్తియారు కొంతసేపు స్థిరచిత్తముతో నేదియో యోజించుకొని తదుపరి యరిసింహునితో, "మిత్రమా! నేనొక సంగతి నుడువదగునా?" అనెను.

"నుడువుము. నిస్సందేహముగ వచియింపుము."

"నీవు నా వచనము పరిపాలింతువా?

"పాలించుటకు యోగ్యమగునది యయ్యేనేని పాలింతును! నేను నీయెడల మిగులఁ గృతజ్ఞుఁడను."

"అది యటుండుము, నా వచనంబుల నాలించి నీవు స్తబ్ధుఁడవు గాని విస్మితుఁడవు గాని కాఁగూడదు"

"ముక్తియారుఖానుని దీర్ఘోపోద్ఘాతము నాలించి యరిసింహుం డాశ్చర్య చకితుండగుచు "వచియింపు" మని బదులు పలికెను.

ముక్తియారుఖానుం డుత్తేజిత స్వరంబున, "అరిసింహా! నేను నీముద్దుకొమరితయం దొప్పుచుండిన రూపలావణ్యాతిశయంబులను గాంచి వ్యామోహితుండ నైతిని. నా కామె నొసంగి యుద్వాహ మొనరింపుము" అనెను.

అరిసింహుం డొక యాసనముపయిం గూర్చుండియుండెను. అతండు విషధరదష్ట వ్యక్తింబోలి తటాలున లేచి నిలచెను క్రోధావేశమున వాని యధరోష్ఠము లదర దొడంగెను. మఱియు నతండు సదర్పంబున, సింహనాద మొనరించి, "ముక్తియారుఖాన్! సిసోదియావంశమునం దనన్యాన్వయమున గోరి స్వార్థసుఖమునకయి తన కన్యకను విజాతీయుని కర్పించి బ్రతుకు జెనటి నేటివఱకు జనియించియుండలేదు. ఓరీ! కపటచిత్తుండా! నీ వీక్షణమునందే మాపురినుండి వెడలిపొమ్ము. మిత్రుండవు గావున బ్రతికిపోతి" వనెను.

ముక్తియారుఖానుం డిట్టుల నవమానితుండయి క్రోధాకలితచిత్తంబున నా పురిబాసి వెడలెను.

మూఁడవ ప్రకరణము.

—♦—

—♦ కుతంత్రము. ♦—

రాత్రి రెండు యామములు మీఱియుండెను. ఆగ్రా నగరమందలి రాజమార్గములు నిర్జనంబయి యుండెను. నలు దెసల గాఢాంధకారము వ్యాపించియుండెను. పథపార్శ్వస్థ స్తంభములయందలి దివ్వెలు మింటిచుక్కలవలె మినుకుమినుకుమనుచుఁ బ్రకాశించుచుండెను.

ముక్తియారుఖాను వీరపురుషుఁడు. గర్వితుఁడు. పఠానుల క్రొన్నెత్తురు వాని శరీర మందంతటను బ్రవహించుచుండెను. అతఁడు షాజహానునకుఁ గుడిభుజము వంటివాఁడు. ప్రత్యాఘాతము వలన—అవమానమువలన—క్రోధమువలన ముక్తియారు పండ్లు పటపటఁ గొఱుకుచు "నీచుఁడా! అరిసింహా! నీవు నిజముగ ముక్తియారుఖానుని యవమానపఱచితివి. కుటిలాత్మా! నినుఁబోలు వందలకొలఁది హిందూయు మాప్రులన—నిజస్వార్థపరాయణులన— కీటకపతంగములం బలె చరణదళిత మొనరింపఁ జాలుదును. నీవు గర్వపూరితుఁ

డవయి, మన్ననమిన్నఱుంగక—యుక్తాయుక్తవిచారరహితుఁడవయి నన్నవమానపఱచితివి. అరిసింహా! నీపతన మనివార్యము.”

ఇవ్విధంబునఁ దనలోఁ దాననుకొనుచు రాజమార్గమున నేగుచుండ నా యంధకారబంధురమున వాని వీఁపు నెవ్వరో తట్టినట్లయ్యెను. అంత నతఁడు చకితుఁడయితిరిగి నిలిచి యొక యపరిచిత వ్యక్తిం గని “నీవెవర” వని ప్రశ్నించెను.

“నేను నీ హితుఁడను.”

“ముసల్మానుఁడవా?”

“కాదు. హిందువుఁడను. రసపుత్రుఁడను.”

“రసపుత్రుఁడవా? అగుచో, నీవు నా హితుఁడవని విశ్వసించుట యసంభవము. నీవు నా హితుఁడవైన—నిట్టి నిశీథసమయంబున నిట్టి యంధకారబంధురంబగు నిర్జన ప్రదేశంబున నన్ను కలిసికొనుటకుఁ గతంబేమి? నీవు నాహితుఁడవు కానిచో, నీశిరమిప్పుడే నా నిశితకృపాణధార చవిచూడగలదు.”

“ప్రతాపవర్మా! నీవంతగ శ్రమనొందఁబనిలేదు. తుదముట్ట నా పలుకుల నాలించిన సర్వమును దేటతెల్లము కాఁగలదు. నీ విపుడుమాత్రవరిసింహుని మందిరమునుండికదా వ

చ్చుచుంటివి?”

“ఔను. అది నీకెటులఁ దెలియును?”

“నీ వచట నవమానింపఁ బడితివి కదా? నీవు వాని ప్రకృతి బాగుగ నెఱుంగవు. అతి నీచుఁడు. అట్టివాని పుత్రికను బరిణయమాడఁ గోరుట నినుఁ బోలు వీరపుంగవున కుచిత కార్యము కాఁజాలదు.”

ముక్తియారుఖానుఁ డాయంధకారమున దాదీర్ఘకాయుఁ డగు నాపరిచిత పురుషు నెవ్వఁడైనదియుఁ బోల్చుకొనలేక పోయెను. అతఁడు సందిగ్ధస్వరంబున:—

“ఈ సమాచారము లన్నింటి నీ వెటుల నెఱుంగఁ జాలితివి?

“నే నెటులనో యెఱిఁగితిని. దానిని వివరించుటవలన బ్రయోజన మేమి? నేను నీ సంకల్పమునకుఁ దోడ్పడ నేతెంచితిని. నీవు నన్ను విశ్వసింతువా?”

“నీ నామ మెయ్యది?”

“అదియు నిపుడు తెలుపను. మఱియొక సమయంబున నడివెదను గాక! నీవు నా సహాయము నర్థించుచుంటివా లేదా? నే నరిసింహుని శత్రువుఁడను.”

“మంచిది. అటులయిన నొక రహస్యప్రదేశమున

కేగుదమురమ్ము."

"నే నిప్పుడొక ముహూర్తకాలమయిన నిచట నిలువఁ జాలను. నీవు నీ దుర్గములోని కేగుము. రేపటి దినమున నర్ధరాత్రి సమయంబున నన్ను నీ దుర్గమునఁ జూడగలవు."

"అట్టి నిశీథసమయమున నిన్ను దుర్గములోనికి రానిచ్చు వారెవరు?"

"నీవు నాకొక యానవా లొసంగుము. ఎట్టి యాటంకమును గలుగదు."

అంత ముక్తియారుఖానుఁడు తన వ్రేలియందలి యంగుళీయకము దీసి వాని కొసంగెను.

"నీవు నా సహోదరుమును రక్షించుట కిచ్చగించితివేని నా ప్రతిననుగూడ నాలింపుము. వినవా?"

"నేను నీ కిరువదియైదు దీనారములను బారితోషిక మిచ్చెదను."

"నేను ధనము నతితుచ్ఛముగఁ దలంతును. నీవు స్వీకరింతువేని నీవు నాకొసంగుట కభిలషించిన దానికంటె ద్విగుణముగ నొసంగఁ జాలుదును."

"అగునో, నీవేమి కోరుచుంటివి?"

ముక్తియారుని చెవిలో నా యపరిచితుఁ డేదియో ను

డిపెను. దానినాలించి యాతఁడు చికితుఁడయ్యెను. పిదప నతఁడె ద్దిరమో తలపోసి "అటులనే జరుగుగాక" యని పలికెను.

చేమోడ్చి యా యాగంతుఁడు వెడలి పోవుటకు నుద్యుక్తుఁ డగుటఁ గాంచి ముక్తియారు వానితో, "నీపేరేమి" అని ప్రశ్నించెను.

"దుర్జయసింహుఁ డని" యాతఁడు బదులు పలికెను.

ముక్తియారుఖానుఁ డానామమును వినిన మాత్రమున నే నిస్తబ్ధుఁడయి నిలిచెను. అతఁ డటుల విస్మితుఁ డగుటకుఁ గారణము లేకపోలేదు.

నాల్గవ ప్రకరణము.

—♦—

—♦ వివాహ సన్నాహము. ♦—

అరిసింహుని ప్రతిపత్తి కృష్ణపక్ష శశిప్రాకరుని భంగి దిన దినము సన్నగిలఁ దొడంగెను. అతఁడు ప్రథమమునఁ దర్బారు నందొక ముఖ్య కర్మచారిగ పరిగణింపఁబడుచుండెడివాఁడు. కాని వాని కిపుడా సన్మానము లేదు—ఆమాన్యత లేదు. అవమానము హెచ్చుచుండెను. వాని వేతనముగూడ నొకవిధముగ నిల

చిపోయెననియే తలంపవలెను. ఇట్లుండ నొకనాఁడు సభాభంగమ
యిన పిదప బాదుషా యరిసింహుని యొక్క రహస్య మంత్రి
మునకుఁ బిలువనంపి వానితో, "అరిసింహా! ముక్తియారునకు
నీకన్యక నొసంగి యుద్వాహ మొనరించుట కెట్టి యాటంక
మేనియుఁ గలదా?" అనిప్రశ్నించెను. అరిసింహుఁడు సవినయ
భావంబున, "ప్రభూ! అన్యు లెవ్వరేనియు నిట్టి విషయమును
బ్రశ్నించియుండిన బ్రత్యుత్తరం బొసంగ నాటంకము గలుగ
వచ్చుగాని, తమవంటివారు ప్రశ్నించుటకేమి వివరించుటకెట్టి య
డ్డంకియుఁ గలుగదని" పలికి తన మనోగత విషయములన్నిం
టిని వ్యక్తీకరించెను.

షాజహాను డాంబికుఁడను లోకాపవాద మసత్యముగా
దు. కాని యతఁడొక్కమాఱుగ న్యాయవిముఖుఁడు గాఁడు.
అరిసింహుని వక్తృత్వము నంతయు నాలించి, "నీ యిచ్ఛ చొ
ప్పున నొనరింపుము. నే నీవిషయమున నట్టి యనురోధమును
దెలుప" ననెను. తదనంతర మతఁడీ విషయమున నెన్నఁ డరి
సింహునితోఁ బ్రస్తావించియుండలేదు.

ఈప్రసంగమునకుఁ బూర్వమే అనసూయ వివాహసం
బంధము నిశ్చయింపఁ బడియుండెను. వెంటనే పరిణయము నె
రపినగాని యాపదలు తొలఁగి పోఁజాలవని యరిసింహుఁ

డు తలంచి యొక సుముహూర్తమును విచారించి వివాహ సన్నాహముల నొనరింపఁ దొడఁగెను.

ఐదవ ప్రకరణము.

పక్షి పంజరమున బంధింపఁబడెను.

వివాహపు గడువు రెండు దినములు మాత్రము గలదు అరిసింహుని మందిర మాశ్రితకుటుంబగణంబుల యాగమనంబున కోలాహల సంజనితమయి యుండెను. బంధుమిత్ర పరివార మా యానందోత్సవమును నెరవుట కరుదెంచియుండెను. కాని దాని పరిణామ మెటులఁ బరిణమించునో యెవ్వ రెఱుఁగుదురు.

అరిసింహుని మందిరమున నానందోత్సవము వెల్లివిరియుచుండెను. ఆ మందిరమున నొక గదియందు చేతనొక లేఖనుఁగొని యనసూయ యొంటిగఁ గూర్చుండి దాని నవలోకించుచుండెను. దాని జదివిన మాత్రముననే— హిమబిందుసందోహసమాచ్ఛన్ననవవికసితోత్పలముభంగి నామె శుభ్ర మల్లికా సదృశముఖాంబుజము గురుతర దుఃఖసంక్లేశము

న విషణ్ణభావమునకుఁ గ్రీడాక్షేత్రమయ్యెం. ఆమె నేత్రముల నుండి రెండశ్రుబిందువులు జారి క్రిందఁబడెను. ఆ బాలిక యొక నిట్టూర్పుఁ బుచ్చి, "అకటా! నేనేకదా యన్ని యనర్థములకుఁ గారణభూతురాలను. నా కతముననే కదా పూజ్యనీయుఁడగు జనకునకు శరీరవ్యాధియు మనస్సున నశాంతియుఁ గలుగుచున్నవి. నేను మరణించిన నీ దుర్నిమిత్తములన్నియుఁ బటాపంచలు కాకుండునా? యని తలపోయుచు నా బాలిక యోజనా నిమగ్నమానసయయి యుండెను.

అత్తరుణంబున నా దరిఁ జూడఁ దాగది బ్రవేశించి తన యనుంగు పుత్రిక కనుదోయి తోయంబులఁ దోఁగియుండుటఁ జూచి విలోకించి, సాశ్చర్య నిమగ్నమానసుఁడగుచు "అమ్మా! ఏల దురపిల్లుచుంటివి" యని ప్రశ్నించెను.

"లేదు. నాయనగారూ!" అని పలుకుచు నా ముద్దుబాలిక తన కరమునఁగల లేఖ నాతని కందిచ్చెను.

దానిని జదువుచు నగ నా రసపుత్రవీరుని ముఖమండలము మలిన భావమును వహించెను. అతఁడు సందిగ్ధస్వరంబుతో "అమ్మా! నీకీ లేఖ యెట్లు లభించె" ననెను.

"ఈ శయ్యపైని"

"ఈ గృహంబున — యీశయ్యపై — ఏమి! ఆశ్చర్య

ము! అరాతు లంతఃపురమున నిశ్శంకభావముతోఁ గ్రుమ్మఱుచుండిరికదా” యనుచు నరసింహుఁడు ద్రుతపదంబుల నాగది నుండి వెడలెను.

ఆ లేఖయం దీదిగువను లిఖించిన విధంబున వ్రాయఁబడి యుండెను.

“అనసూయా! జాగ్రత్త! నే దర్థరాత్రమున నీకొక గొప్ప విపత్తురానై యున్నది. నీ తండ్రిని వెంటఁగొని సంధ్యాసమయంబుననే దుర్గమును విడిచిపొమ్ము.”

లేఖ నెవరు వ్రాసినదియుఁ దెలియదు. దాని నెవరు లిఖించియుండినను నిదియంతయు శత్రువులప్రతారణము—భయప్రదర్శకమని యరిసింహుఁ డనుకొనెను.

ఇవ్విధంబుననే మున్నొక మా అరిసింహుని పేర నొక జాబు వచ్చి యుండెను. కాని దానియందు లిఖించియున్న తెఱంగున నెట్టి విపత్తియు గలిగి యుండలేదు. అందువలన నతఁ డీమాఱును నా విషయమున దగురీతిఁ దర్కింపఁ డయ్యెను.

రాత్రి యొకయామము గతించినది. ప్రకృతి ఘోరాంధకారాచ్ఛాదితమయి యుండెను. అరిసింహుని విస్తృతమందిరంబున నెల్లరు సుఖనిద్రయందు నిమగ్నులయియుండిరి. నిస్త

బ్ధతాంధకారము లాగంభీరనిశీథ, పృథ్వీరాజ్యము నేలుచుండెను.

అట్టి యంధకారంబున—ప్రచ్ఛన్నభావంబుల శరీరాచ్ఛాదన మొనర్చుకొని మూఁడువందల పఠాన్సైనికు లరిసింహుని ప్రాసాదపార్శ్వస్థానస్థ కాననంబునఁ బ్రవేశించిరి. వార లతుల రహస్యముగ నా యుద్యానమునఁ బ్రవేశించి యెవరి యాజ్ఞకొఱకో వేచియుండిరి. అట్టి తరుణంబున నా సైనికుల మధ్య నొకపురుషుఁ డస్ఫుటస్వరంబున, "మాన్యయా సింహా! మీ వీరప్రాకార నిమ్నప్రదేశమున వేచియుండుము. మేము పెరటి మార్గమున లోన బ్రవేశించెద" మనెను.

అరిసింహుఁ డస్ఫుటస్వరంబున, "ద్రోహుల విషయంబున నీ కార్య మొనరించుట యుచితముగాదు. రాజు మా పేరు లెన్నటికిని విస్మరింపఁ జాలఁడు. నీ యుత్సాహమ్ము వ్యర్థముఁ గావింపుము. నేను వెడలిపోయెద" ననెను.

"నీ విట్టి సమయంబునఁ గోపించుట భావ్యము కాదు. నీవు దుర్గము యెదుటినుండి యాక్రమణము జేయుము. మేము మా యిష్టప్రకారము ప్రవర్తించెద మని" ముస్తఫాఖానుఁ డనెను.

అనసూయ వివాహసంబంధము చౌహానరాజకుమారునితో

నిశ్చయింపఁ బడుట కర్ణాకర్ణిగవిని తనకోరిక యీడేరమి క్రోధావేశుఁడయి యుచితానుచిత జ్ఞానరహితుఁడయి ముక్తియా రునిఁ బురిఁ గొల్పి దుర్జయసింహుఁ డిట్టి యనర్థమును గల్పించెను. తదుపరి యతఁడు తన ప్రమాదమును గుర్తించి, "అకటా! నే నెంత యవివేకిని. క్రోధావేశమున నేనెట్టి యకార్యమున కుద్యమించితిని? కులబాలికను బట్టి పఠానుల పాలొనరించుటయా? దీనికి మించి మఱియొక ఘోర కలుషముండునా!" యని పరిపరివిధంబులఁ జింతింపఁ దొడంగెను. ఆహా! అనురాగమనునదెట్టి గుణమో చూడుఁడు. దుర్జయసింహుఁ డానాఁ డటుల ననసూయవలనఁ బరిభవింపఁ బడియు, వాని కామెయందుగల యకృత్రిమానురాగమువలన, నామె కెట్టి చెడుగును గల్గింపఁ దలంపఁ డయ్యెను. అందుచే నతఁడు రాగల విపత్తునుండి యాంబాలిక నుద్ధరించుట కామె కొక లేఖ వ్రాసియుండెను. తాను వ్రాసిన జాబు వ్యర్థమగుట యతఁడు తెలిసికొనెను. అరిసింహుఁడు తన కన్యకను వెంటఁ గొని పలాయితుఁడు కాఁడయ్యెను. దుర్జయసింహుఁ డీయనుతాపంబున సంతప్తుఁడగుచు నెట్టులేనియు నీ బాలికను శత్రువులబారి నుండి తప్పించుట తన ముఖ్య కర్తవ్యమని యూహించుచుండెను.

పరేంగితజ్ఞుఁడగు ముక్తియారు దుర్జయసింహుని మనోగత భావములను క్షణకాలములో గుర్తించి "వీనిని తక్షణమే బంధింపుఁ డని" తన సైనికుల కాజ్ఞాపించెను.

దుర్జయసింహుఁడు తనన్ని గాపాడుకొన యత్నించుటకుమున్నే పఠానులవలన బందీకృతుఁ డయ్యెను. ముక్తియారా మూఁడువందల సైనికులను వెంటఁగొని పెరటి మార్గంబున నరిసింహుని దుర్గమునఁ బ్రవేశించెను.

అరిసింహుఁ డా సైనికుల గంభీర కోలాహలమున మెలకువఁ గని లేచి చూచెను. అచట వాని సైనికు లరాతిసైన్య నిచయములోఁ దలపడి ప్రాణపణంబునఁ బోరుచుండిరి. అరిసింహుఁడు త్వరితగతిఁ దన యనుంగు కూఁతురు నివసించు గది వైపునకుఁ బరుగిడెను. అనసూయయు నీ కోలాహలము వలన శయ్యను బరిత్యజించి లేచి నిలచెను. అపుడా బాలిక తన జనకుని కంఠస్వరమును గుర్తించి ద్వారము దెఱచెను.

అరిసింహుఁడు వెంటనే యా మందిరము జొచ్చి తన ప్రాణప్రదంబగు యనుంగుకూఁతు కరమును సుదృఢముగ బట్టుకొని యచటినుండి నిర్గమించెను. అనసూయ మందిరమునకుఁ జేరి వాని స్వీయమందిరము నటుపయి విలాస మందిరమును గలవు. అప్పటి కింక నరాతు లాస్థానమునకుఁ జేరియుండలేదు.

అరిసింహుఁడు తన కన్యకను వెంటనిడుకొని విలాసమందిరపు టుత్తరద్వారమార్గమునఁ బలాయితుఁడగుటకుఁ బ్రయత్నించుచుండెను. అనసూయ యింతదనుక స్థిరభావంబున దనతండ్రి వెంటఁ జనుచుండెను గాని యిప్పుడు నామె మనోభావములు పరివర్తనము నొందెను. బాలిక కంపితస్వరంబున, "నాయనగారూ! నిలువుఁడు. కొంచెము తాళుఁడు. నా ప్రాణసమమగు నొక వస్తువను గొనితెచ్చుట మఱచితి" నని పలుకుచు దనతండ్రి ప్రత్యుత్తరము నపేక్షింపకయే యామె తన గదివైపునకుఁ బరుగిడెను. ఆమె తన తండ్రివెంట గదినుండి వెడలుసమయంబున చంద్రకాంత శిలావినిర్మితమగు నిజజననీ ప్రతిమను దెచ్చుట మఱచియుండెను. అనసూయ యటులఁ బరుగిడుచుండ నకస్మాత్తుగా ముక్తియారుసేనాసమేతముగా నచటికిఁ జేరి యా బాలిక మార్గము నిరోధించి "యీ బాలికను బంధింపుఁడు. ఈమె దేహము నెవ్వరు స్పృశింపరాదు. జాగ్రత్త!" యని తన సైనికుల కాజ్ఞాపించెను. పక్షిపంజరమున బంధింపఁబడెను.

అరిసింహుఁడు తన పుత్రిక రాకయందుఁ దడవగుట నెఱింగి భయశంకాకుల స్వాంతుఁడై యా వైపునకుఁ బరుగిడెను. మఱియు నతఁ డచటి దృశ్యమును విలకించి స్తంభీభూ

తుం డయ్యెను. అరిసింహుం డటులం దన వైపున కరుదెంచుట గాంచి ముక్తియారుఖాను వేగముగా వాని వైపునకుం బరుగిడెను. అరిసింహుఁడు దృఢహస్తంబునం దలవారిం బట్టుకొని తన మార్గమునకడ్డు తగిలిన సైనికుల నవలీల నేలంగూలం ద్రోయుచుండెను. వాని యున్మత్తభావమును సింహపరాక్రమమును గాంచి శత్రుసైనికులు వాని మార్గమును విడిచి తొలఁగి పోవుచుండిరి. ఈ సమయావసరమును బడసి యరిసింహుడు తన కన్యక సమీపమునకుం బోయి చేరుకొనెను. అపుడా బాలిక కాతరస్వరంబున — నిరుపాయభావంబున, "తండ్రీ! రక్షింపుము! రక్షింపుము!!" అని కేకలిడెను.

అరిసింహుండు ముహూర్తకాలము తన కన్యక వైపునకుం దదేకదృష్టినిగుడించి యుత్తర క్షణముననే యున్మత్తనిభంగి వికటహాసమొనరించుచు, నరాతిరుధిరప్లావిత నిశితఖడ్గము తన ప్రాణప్రియంబగు దుహితవక్షస్థలమున నామూలాగ్రోద్భిత మొనరించి, "తనయా! నిష్కపటుల సంరక్షింపవలయునో యటుల గాపాడితి" ననెను. ఆ కుసుమకోమలాంగి యశని దారుణాఘాతభిన్నలత విధంబున భూతలంబున బతితమయ్యెను.

ముక్తియారుఖానుం డీభీషణకాండమును గాంచి పది యడుగులు వెనుకకొదిఁగ నిలచియుండెను. వాని సైన్యగణము

శ్రీవలన మార్గమును విడిచి వైచెను. రసపుత్రి మానసంరక్షార్థమయి స్వహస్తముతో నరసింహుఁడు నిజ కన్యకను వధింప వలసివచ్చెను. ఈదృశ్య మరాతులకు నూతనముగఁ దోఁచెను. అరిసింహుఁడు విషణ్ణవదనంబుతో హతకన్యకను దన చేతుల యందుఁ దీసికొని త్వరితగతి విలాసమందిరమునఁ జేరెను.

ముక్తియాఁపు స్థిరపడి తదేకదృష్టి నీభీషణకాండమును జూచుచుండెను. అట్టి సమయంబునం దకస్మాతుగా తీక్ష్ణధారా శర మొకటి వాని వక్షస్థలమును జీల్చుకొని పోయెను. ముక్తియాఁపు వెనుకకుఁ దిరిగి చూచెను. ఉన్మత్తుఁడగు దుర్జయసింహుఁ డొక హస్తమునఁ దలవారియు రెండవ హస్తమున విల్లును ధరించి పఠానుసేనను నిపాత మొనరించుచుండెను. ముక్తియా రా తృఢాఘాతము వలన భూమిపయి నొఱిగి ప్రాణములఁ దొఱఁగెను.

దుర్జయసింహుఁడు శత్రుసైన్యమును సంహరించుచు ననసూయానుసంధానమునకై పరుగిడెను. అతఁడు విలాస మందిరమందుఁ బ్రవేశించి సదాప్రఫుల్లశుభ్రకుసుమము భిన్నవృంతమై భూతలంబునఁ బడియుండుటఁ గాంచెను. దుర్జయసింహుఁ డాదృశ్యమును బరికించి నిశ్చేష్టితుఁ డయ్యెను. అగఁడు కాతర స్వరంబున, "అనసూయా! నా యపరాధము

లను మన్నింపు" మనెను.

ప్రత్యుత్తరము లేదు—కుసుమకోమలాంగియగు కులకన్య దేహపంజరమునుండి ప్రాణపక్షి యంతకుఁ బూర్వమే పలాయన మొనరించియుండెను. దుర్జయసింహుఁడు నిశ్చలదృష్టి నాదారుణరక్తస్రావితదేహము వైపునకు దృష్టిపాత మొనరించెను. అతఁడు రాజపుత్రశిరస్త్రాణరాయణాగ్రతేజుఁడగు అరిసింహుని నొకమాఱవలోకించెను. పిదప నతఁడు కరుణాస్వరంబున, "అనసూయా! ప్రాణేశ్వరీ! యీ దుర్జయసింహుఁడు—రాజకులకళంకుఁడు.—నీయెడల నిట్టి దారుణాత్యాచారముల నొనరించియుండెను. ముక్కయూరు తన చేఁతలకుఁ దగిన ప్రాయశ్చిత్తమును బడసి యున్నాఁడు. ప్రియా! నిన్ను సజీవిగ బడసియుండిన—నీతోఁ గరము తీయని సరసల్లాపంబుల నాలించియుండిన- నన్నుఁ బోలు భాగ్యశాలిగఁ దలంచియుందును. అకటా! నే నిపుడేమి చేయుదును? ఈజన్మమున బడయఁజాలకుండినను బరలోకంబునందైన గలిసికొనఁ జాలుదును. నిలువుము! నిలువుము!! ఇదే, నేనును వచ్చుచుంటిని. నీ వెనువీడువాఁడను గానని" పలుకుచు దుర్జయసింహుఁడు తీక్ష్ణధారాశోణితఖడ్గమున దన వక్షస్థలమునుఁ బొడుచుకొని మృతినొందెను.

అరిసింహుఁడు—మందభాగ్యుఁడగు అరిసింహుఁ డేమి యొనరించెను? పాఠకులావిషయము ముందుఁ దెలిసికొన జాలుదురు.

*　　*　　*　　*　　*　　*

సంధ్యా సమయమయ్యెను. నీలితనభోమండలమున జకచక ద్యుతులీనుతారకలు నిశ్చల యమునాంభ దర్పణంబునఁ దమ శృంగారమును మాటిమాటికిఁ జూచుకొనుచుండెను. ఆ సమయంబున రాజమార్గమందు ఘోరతర కోలాహలము—పలుదిశల కరదీపికల ప్రకాశము—గంభీర వాద్యధ్వని—వాని మధ్య జనరవము.

వరుఁడు వధూపాణిగ్రహణమునకై వచ్చుచున్నాఁడు వరుఁ డరుదెంచి యరిసింహుని మందిర ప్రాంగణమున నిలచెను.

వరుఁడు దుర్గాధిపతి ప్రాసాదము చెనకేగుటఁ గాంచి పురజనులచటికి వచ్చిచేరిరి. ద్వారమును సమీపించిన పిదప వాద్యములు నిలచిపోయెను. కరదీపికల ప్రకాశము మందగించెను. వరుఁడు విస్మయాన్విత చిత్తుఁడగుచు దుర్గములోని కేగెను. కడచిన రాత్రియే పూర్వోక్త భీషణఘోరాత్యాచారము జరిగియుండెను. వివాహగృహమున దివ్వెలు లేవు—కో

లాహలము లేదు—వాద్యవిశేషములు లేవు—నృత్యగానసభలు లేవు—వైవాహికభూసుర సభలు లేవు. వరుఁ డాశ్చర్యచకితుఁ డయ్యెను.

వరుఁడు సంశయసంభ్రమ సంకలితచిత్తుఁడయి సౌధోపరి భాగమున కేగెను. అచట నేమి కలదు? నిస్తబ్ధతాఖండ రాజ్యము—గాఢాంధకారబంధురము—జనసంచార విరహితము. అకస్మాత్తుగా నరసింహుఁ డచట వానికి బ్రత్యక్షమయ్యెను. వాని ముఖము బీభత్సరసపరిపూరితము. ఘోరవిభీషికా నిలయము. ద్యుతి విహీనము. అతఁ డావరుని గాంచినంతనే యున్మత్తునిభంగి వికటహాసమొనరించుచు వాని కరమును బట్టుకొని విలాసమందిరము లోనికిఁ గొనిపోయెను.

ఆ మందిరము పూర్ణగా ప్రోజ్వలితము. విస్ఫటికాచప్రణ స్థాపిత కుడ్యచతుష్టయము. పుష్పమాలాలంకృతము. హర్మ్యతలము పుష్పరాశి విరాజితము. ఆపుష్పరాజమధ్య బహుమూల్యమగు చమికీపనితనముచే నొప్పుచుండిన ముకమలు యొత్తరు వలన నావృతంబగు వస్తువెట్టిదియో కలదు. నరసింహుఁడు వక్రదృష్టి నాయొత్తరు నెమ్మదిగాఁ దొలఁగించెను. వాహన రాజకుమారుఁ డావిభీషికామయదృశ్యమును బరికించి భీతచేతస్కుఁడయి కొంచెము వెనుకకుఁ దొలఁగి నిలిచెను. వాని

ముఖము వెలవెల బారెను. పిదప నతఁ డరిసింహునితో. "మహాశయా! ఇదియేమి" యని ప్రశ్నించెను.

అరిసింహుఁడు—రాజకుమారా! ఇయ్యదియే మానసంరక్షణము. అనసూయ యీలోకమున నీకయి వేచియుండఁ జాలదయ్యెను. ఆమె పరలోకంబున నిన్ను గలిసికొనఁగలదు.

అరిసింహుఁడు గంభీరభావమున—స్నేహోచ్ఛలిత హృదయమున—అనసూయ మోమును బలుమారు ముద్దుగొనెను. పిదప వికటహాస మొనరించుచు నచటినుండి వెడలెను. అప్పటినుండియు నున్మత్తుఁడగు దుర్గాధిపతి నచట నెవరును జూడలేదు.

ఓం, శాంతిః, శాంతిః, శాంతిః.

సమాప్తము.

రాజబోధ నవలలు

మాయామయి.

నాల్గవ భాగము.

ఇదియొక విచిత్ర ఘటనాసంపూర్ణ నవలానవరత్నము. నవరస కాననమందలి విచిత్రభావకల్పనా కుసుమముల యత్యంత హృదయంగమ సంజీవచిత్రము. నాయికా నాయకుల చరిత్ర శిల్పముతోపాటు యత్యద్భుత కల్పనా వైచిత్ర్యంబులం జే జదివెడు చదువరులకు ... స్వానమును జనింపం జేసి యొ క్కమాఱులు చదివినను మరల మరలం జదువవలయునను నా సక్తియెంత గలిగించుచున్నది. ఇందలి విచిత్ర కల్పనలు హృదయపరిశోధకములై విస్మయానందదాయకభావముల ను దయింపం జేసి చదువరులను సంతోషభరితులనుగ నొనరింపం జాలి యున్నవని పలువురు తమ యభిప్రాయమును వెల్లడించియు న్నారు. ఆంధ్రసారస్వతకుసుమకాననంబున ననేక నవలారూప భ్రమరములు లలిత ఝంకారములు వినిపించుచున్నవి. ఈనవలా రూపషట్పద ఝంకారములు నత్యంత మనోహరములై చిత్తాకర్షణ ములై నూతనమార్గ ప్రవర్తకములై యొప్పారుచున్నవి. ఈనవ లయొక్క మొదటి మూఁడు భాగములు చదివిన వారిలో సం తసమంది యామహానందమును మాకు వ్రాయని వారరుదు.

వెల:—చందాదారులకు రు 1-0-0—ఇతరులకు రు 1-8-0.



For copies, apply to —

KOSURI RANGAIAH & SONS.

NARSAPUR.



13782